మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించాలి : జిల్లా కలెక్టర్

కొత్తకోట జనవరి 19 ప్రభాతవార్త : వ్యవసాయ యోగ్యమైన భూమి కలిగిన రైతులకు రైతు భరోసా లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హుల ఎంపిక కోసం జరుగుతున్న సర్వే విషయమై ఆదివారం కొత్తకోట మున్సిపాలిటీ కార్యాలయంలో కలెక్టర్ మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని దండుగడ్డ ప్రాంతంలో వ్యవసాయ యోగ్యం కానీ భూములను, ఇప్పటికే లే అవుట్లుగా మారిన భూములను తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్, వ్యవసాయ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన, నిజమైన రైతులకు రైతు భరోసా లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా వ్యవసాయ యోగ్యం కానీ భూములను లే అవుట్లు, ఇళ్ళు నిర్మించుకున్న భూములు, భూసేకరణ చేసిన భూములను గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. రెవెన్యూ సర్వే నెంబర్ల ఆధారంగా సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి ఇప్పటికే వ్యవసాయానికి యోగ్యం కాని భూములను గుర్తింపు ప్రక్రియ ముమ్మరం చేయాలని సూచించారు. తహశీల్దార్, వ్యవసాయాధికారులు, మున్సిపల్ కమిషనర్ సమన్వయం చేసుకుంటూ వ్యవసాయ యోగ్యం లేని భూములను గుర్తించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పూర్తయిన సర్వే ఆధారంగా జాబితా సూపర్ చెక్ చేసి నిజమైన అద్దె దారులు ఎవరు, నిజమైన అర్హులు ఎవరు అనేది పక్కాగా గుర్తించాలన్నారు. ప్రత్యేక అధికారి జడ్పి డిప్యూటీ సిఈఓ రామమహేశ్వర్, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ చెన్నమ్మ, మున్సిపల్ కమిషనర్, వ్యవసాయ అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూములపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఈ పథకాలు నిరంతర ప్రక్రియ: జిల్లా కలెక్టర్

గద్వాల, జనవరి 19 ప్రభాతవార్త : జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని, ఇదొక నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జారీ చేసిన ప్రకటనలో కలెక్టర్ నూతన రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై ప్రజలు ఆందోళన చెందకుండా ఉండేందుకు కలెక్టర్ స్పష్టంగా తెలియజేశారు. జిల్లాలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో, మున్సిపాలిటీలు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరంతరంగ ప్రజా పాలన కేంద్రాలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుత జాబితాలో పేర్లు లేని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకొని వారు కూడా ఈనెల 21 నుండి 24 వరకు జరిగే గ్రామసభలలో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పథకాలను అమలు పరచడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ సంతోష్

అర్హులందరికీ రేషన్‌కార్డులు

- 21నుంచి 24వరకు గ్రామసభలు
- జీపీలకు పంపింది తుదిజాబితా కాదు
- పేర్లు రానివాళ్లు అధైర్యపడొద్దు
- ఇందిరమ్మ ఇండ్లు,రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి (జీఎంఆర్)

భూత్పూర్,జనవరి 19,ప్రభాతవార్త : రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్‌కార్డులు మంజూరు చేస్తుందని,గ్రామ పంచాయతీలకు పంపింది తుది జాబితా కాదని,లిస్టులో పేర్లురాని వారు అధైర్య పడొద్దని,ఈ నెల 21నుంచి 24వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించే గ్రామసభల్లో కొత్తగా ధరఖాస్తులు స్వీకరిస్తారని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్‌కార్డుల జారీ ప్రభుత్వ నిరంతర ప్రక్రియని ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.నియోజక వర్గంలో రేషన్‌కార్డుల జారీ ఒక రోజుతో ఆగేదికాదని,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్‌కార్డుల జారీ ప్రభుత్వ నిరంతర ప్రక్రియ అని అన్నారు.కాంగ్రెస్ ఆరు గ్యారంటీలలో ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు.తమ ప్రభుత్వం ప్రజలు,రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ఈ నెల 21నుంచి 24వరకు నాలుగు రోజుల పాటు ఆయా గ్రామాలు,పట్టణాలలో సభలు నిర్వహించి అర్హులైనవారి రేషన్‌కార్డులు ఇతర సంక్షేమ పథకాలను అమలుచేసే ధృవ పత్రాలను అందజేస్తారని,రేషన్‌కార్డులు లేనివారు,పేర్లు రానివారు కొత్తగా నమోదు చేసుకునే వీలు కల్పించిందని పేర్కొన్నారు.గ్రామసభల్లో అధికారులు,ప్రజాప్రతినిధులసమక్షంలో ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులను అందరిఆమోదంతో ఎంపిక చేస్తారన్నారు.

ప్రజలకు పారదర్శక పాలన

అందించడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యం

నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 19 ప్రభాతవార్త:ప్రజలకు పారదర్శక పాలన అందించడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యమని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. తాడూర్ మండలం నాగదేవుపల్లె గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలనలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రజలకు పారదర్శక పాలన అందించేందుకు ప్రతి గ్రామంలో సచివాలయ భవనం అవసరమని భావించి సచివాలయ భవనం లేని ప్రతి గ్రామాన్ని గుర్తించి నూతన భవనాలను త్వరితగతిన నిర్మాణమయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారని తెలిపారు. ఇందులో భాగంగా నాగదేవుపల్లె గ్రామంలో నూతన గ్రామ సచివాలయం భవనం నిర్మాణానికి భూమి పూజ చేసుకోవడం చాలా సంతోషమన్నారు. గ్రామపంచాయతీకి భూమి దాతలు జక్కా కృష్ణారెడ్డి, జక్క వేణుగోపాల్ రెడ్డి, జక్కా సందీప్ రెడ్డి తోపాటు తాడూర్ మండల పీఎసీఎస్ చైర్మన్ రామచంద్రరెడ్డి, సంబధిత అధికారులు, మరియు నాగదేవ్ పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేను పలువురు నాయకులు శాలువాలతో సన్మానించారు.

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

యోగి వేమన జయంతిని

అధికారికంగా నిర్వహించాలి

సురవరం పేరును తెలుగు యూనివర్సిటీకి పెట్టాలి

ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ సామల పాపిరెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 19 ప్రభాతవార్త: రాష్ట్రస్థాయిలో వేమన జయంతిని ప్రభుత్వపరంగా నిర్వహించాలని ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ సామల పాపిరెడ్డి రాష్ట్ర ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు. పాలమూరు రెడ్డి సేవా సమితి ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో విశ్వకవి యోగివేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. మహబూబ్‌నగర్లోని రాజా బహదూర్ రెడ్డి కన్వెన్షన్‌లో వేమన విగ్రహం వద్ద పూలమాలతో అలంకరిం చి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ సామల పాపిరెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గానికే కాకుండా అన్ని వర్గాల, అన్ని కులాల అభిమాన కవి మార్గదర్శకుడు, సామాజికవేత్త యోగి వేమన అని తెలిపారు. వేమన రాసిన అన్ని పద్యాలను సమీకరించి ఒక కావ్యంగా తయారు చేయాలని కవుల కు విజ్ఞప్తి చేశారు. అలాగే సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు యూనివర్సిటీకి నామకరణం చేయాలని కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రస్థాయిలో రెడ్ల సమైక్యతకు, సంఘటీకరణ కొరకు సేవా భావంతో కూడిన స్వచ్ఛందంగా సేవలందించే ఒక రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటు కావాలన్న దృఢ సంకల్పంతో తాము కృషి చేస్తున్నామని తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మాట్లాడుతూ యోగివేమన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతామని తెలిపారు.

వేమన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సభ్యులు

క్యాలెండర్ ఆవిష్కరణ.. పాలమూరు రెడ్డి సేవా సమితి క్యాలెండర్‌ను -మిగతా4లో..



మరో గుడ్ న్యూస్..

- అమలుకు మరో రెండు పథకాలు
- రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు ముమ్మర ఏర్పాట్లు
- రేపటి నుంచి గ్రామసభలు
- దరఖాస్తులు స్వీకరించేందుకు చర్యలు

మహబూబ్‌నగర్‌బ్యూరో,జనవరి19 ప్రభాతవార్త:కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారికి శుభవార్త చెప్పింది కాంగ్రెస్ ప్రభుత్వం. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లపై కూడా ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మరో రెండు పథకాలను ప్రారంభించేందుకు సన్నద్ధమవుతున్నది.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్‌లు అందజేసేందుకు యంత్రాంగం సిద్ధమైంది. గతంలో మాదిరి గ్రామసభలో నిర్వహించి దరఖాస్తులు స్వీకరించి ప్రజాపలనలో అందించిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకొని జాబితాను రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది.ఈనెల21నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్‌ల లబ్ధిదారుల జాబితా కులగణన (సామాజిక) సర్వే ఆధారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని మహబూబ్‌నగర్ కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21నుండి 24వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించనున్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుంది. ఇప్పటికే గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తు జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని ఆమె తెలిపారు. ఈనెల 26 ప్రారంభించే నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయలు/ ఫీడ్ బ్యాక్‌లను తీసుకోవడంతో పాటు ఈ గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, ఎండిఓ కార్యాలయంలో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను తగు రితీలో పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. అర్హులైన తుది జాబితాలను ప్రకటించడానికి ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీచేయడం జరుగుతుంది.

వదేంద్ల నిరీక్షణ.. రాష్ట్ర ఆవిర్భావం నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం పేద ప్రజలు నిరీక్షిస్తున్నారు. దాదాపు 10 సంవత్సరాల తర్వాత, పేదల సుదీర్ఘ నిరీక్షణ ఇప్పుడు ఫలించబోతోంది. ప్రస్తుత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కీలకంగా ముందుకు వెళుతోంది. జనవరి 26 నుంచి జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని చెబుతూ వస్తోంది. మరికొద్ది రోజుల్లో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం కానునట్లు సమాచారం. అయితే సమగ్ర కులగణన ఆధారంగా చేసిన తుది జాబితా ఇప్పటికే జిల్లాలకు చేరినట్లు తెలుస్తుంది. ఈ లెక్క ప్రకారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వనపర్తికి తక్కువ రేషన్ కార్డులు సుమారు 6600కు పైగా వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

కీలకం కానున్న రేషన్ కార్డు..

ప్రభుత్వం ఇకమీదట అమలు చేసే పథకాలకు తెల్ల రేషన్ కార్డు కీలకంగా మారనున్నట్లు తెలుస్తున్నది. రేషన్ కార్డు ఆధారంగానే వివిధ పథకాలు అమలు చేయనున్నట్లు సమాచారం. రూ.500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 200యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, విద్యార్థులకు ఫీజు రీయాంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ ఇలాంటి తదితర పథకాలకు రేషన్ కార్డు అనుసంధానం చేయనున్నారు.ఈ క్రమంలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చాలా కీలకంగా మారనున్నది.

అర్హులందరికీ కార్డులు, ఇండ్లు..

అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను అందజేసేందుకు యంత్రాంగం సిద్ధమవుతున్నది. కార్డుల మంజూరికి గాను దరఖాస్తులను స్వీ కరించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందనీ ప్రభుత్వం తెలిపింది. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తిం ప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహి ళల బ్యాంకు ఖాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బది లీ చేయడం జరుగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల మున్సిపాలిటీలలో కలిసిన గ్రామాల్లో 2023 24 లో జరిగిన ఉపాధి హామీ పనుల జాబితాను పరిగణనలో తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇది నిరంతర ప్రక్రియ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియని, చివరి లబ్ధిదారుల వరకు అందిస్తం. ఇందులో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈనెల 24 వరకు గ్రామ సభలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేశాము. గతంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల మాదిరిగానే 21 నుండి జరిగే గ్రామ సభలు నిర్వహిం చనున్నాం. అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి.

కొత్త రేషన్ కార్డుల జారీకి గత ప్రభుత్వ జీవోనే అమలు

720 ఎకరాల మెట్ట భూమి 3.20 తరి భూమి

గ్రామసభల ద్వారానే పథకాలకు అర్హులు అర్హులను ఎంపిక చేయనున్న అధికారులు

ఇటిక్యాల, జనవరి 19 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి కొత్తగా రేషన్ కార్డులు జారీ చేస్తుండగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన జీవోనే ఈ ప్రభుత్వం కూడా అమలు చేయనుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు. పింఛన్లు. ఇతర సంక్షేమ పథకాలు పొందాలంటే 7=20 ఏడు ఎకరాలు 20 గుంటల మెట్ట భూమి.3=20 మూడు ఎకరాలు 20 గుంటల తరి భూమి ఉండాలని జీవోను అమలు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొత్తగా రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు పొందాలన్న అర్హులైన వారు ఆ జీవో ప్రకారం పథకాలు పొందే అవకాశం ఉంది. ఈనెల 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించనుండగా ఇందులో వ్యవసాయం సాగు చేసుకున్న భూముల రైతులకు రైతు భరోసా పథకం. జాబు కార్డు కలిగి ఉండి ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం. ఇందిరమ్మ ఇండ్లు. కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే కులగణన సర్వే, ప్రజాపాలన దరఖాస్తుల ద్వారా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు. కొత్త రేషన్ కార్డుల జారీ కోసం ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. వాటి ఆధారంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం గ్రామాలలో మూడు రోజులుగా అర్హులైన వారిని పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు పర్యటిస్తూ దరఖాస్తు చేసుకున్న వారి ఆర్థిక స్థితిగతులపై సర్వే నిర్వహిస్తున్నారు. అర్హులైన వారికి నాలుగు సంక్షేమ పథకాలు అందించేందుకు గాను ప్రభుత్వం ఆదేశాలు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులు సర్వే ఆధారంగా ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు గ్రామ సభలను ఏర్పాటు చేయనున్నారు. పథకాల కోసం అర్హులను కూడా గ్రామసభలోనే ఎంపిక చేయనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం మంత్రులు కూడా ప్రకటించారు. గ్రామసభల ద్వారా అర్హులైన వారు జాబితా ప్రకారం ఈనెల 26 నుండి పథకాలను ప్రభుత్వం వారికి అమలు చేయనుంది. కులగణన దూరంగా మండలంలో 640 మంది రేషన్ కార్డుల కోసం జాబితా ఉండగా ప్రజాపాలన ద్వారా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారు సైతం. కులగణన ఆధారంగా జాబితాలో పేరు లేని వారు కూడా గ్రామ సభల్లో కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రులు స్పష్టం చేస్తున్నారు. పై పథకాల కోసం అర్హులను ఎంపిక చేసినందుకు ఇప్పటివరకు ప్రభుత్వం కొత్త జీవో విడుదల చేయలేదని గత ప్రభుత్వం అమలు చేసిన జీవో నే అమలు చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

పెద్దదిన్నె శివారులో యాసంగిలో సాగుచేసిన మొక్కజొన్న పంట

శేష వాహనంపై ఊరేగిన కైలాసనాథుడు

- కొనసాగుతున్న ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు

- ఆలయానికి పోటెత్తిన భక్తులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,జనవరి 19 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ ఉమామహేశ్వర ఆలయం భక్తజనంతో కిటకిటలాడింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా కైలసనాథుడు పార్వతీ సమేతంగా శేషవాహనంపై మడవీధుల్లో విహరించారు. ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తుల రద్దీ పెరిగింది. ఆలయ పరిసరాలు శివ నామస్మరణతో మారు మ్రోగిపోయాయి.తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వేలాది భక్తులు ఆలయాన్ని దర్శించుకున్నారు. పాపనాశినీలో పుణ్యస్నానాలు అనంతరం గర్భగుడిలోని పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకలకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ ధర్మకర్త ఛైర్మన్ భీరం మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అచ్చంపేట ఆర్టీసీ కొండపైకి ప్రత్యేక బస్సులను నడుపుతోంది. పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. సిఐ రవీందర్, ఎస్ఐ రమేష్ పర్యవేక్షించారు.

శేషవాహనంపై ఊరేగుతున్న ఉమాపతి

రాష్ట్రంలో తొలి మహిళా కబడ్డీ అసోసియేషన్

గద్వాల, జనవరి 19 ప్రభాతవార్త : రాష్ట్రంలోనే తొలి మహిళా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షురాలిగా డాక్టర్ డీకే స్నిగ్ధ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్వి ఈవెంట్ హాల్ లో కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మహేందర్ రెడ్డి, ఆల్ ఇండియా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జగదీశ్వర్ యాదవ్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. చీఫ్ పాట్రన్ గా మహబూబ్‌నగర్ ఎంపీ అరుణ, ప్యాట్రన్ గా వెంకటేశ్వర్ రెడ్డి, అధ్యక్షులుగా డి కె స్నిగ్ధ రెడ్డి, చైర్మన్ గా డి.అబ్రహం సెక్రటరీ గా ఎం.నరసిం హట్రెజరర్గా, చందు రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లీగల్ అడ్వైజర్ గా టి తరుణ్, ఉపాధ్యక్షులు గా టి.వెంకటేష్,బీమయ్యా, సి.నర్సింలు, గోవిందు, తిరుపతి, కె రాజశేఖర్, జాయింట్ సెక్రెటరీ గా టీ.నాగేష్, శివ, ముని రెడ్డి, కృష్ణ, బీ క్రిష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరి గా టి రవి, కే జగదీష్, ఎన్.రజినీకాంత్, ఎన్ రాజేందర్, రాజశేఖర్, కె సురేష్, టి.రాము, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా భాష ,కృష్ణ, ఎం.వెంకటన్న ,జి.రఘు, జి పర్వ, ఈ.రమేష్ ,సర్వేశ్వర్ రెడ్డి, వీరేష్ గట్టు, గీతారెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి కురుమూర్తి గౌడ్, నాగర్‌కర్నూల్ సెక్రెటరీ యాదయ్య గౌడ్,

జిల్లా అధ్యక్షురాలుగా డాక్టర్ డికె స్నిగ్ధ రెడ్డి ఎన్నిక

కబడ్డీ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ డీకే స్నిగ్ధ రెడ్డి

కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఎన్నికైనా డాక్టర్ డీకే స్నిగ్ధ రెడ్డిని సన్మానం చేస్తున్న క్రీడాకారులు

మహబూబ్‌నగర్ పిడి బాలరాజు, రిటైర్డ్ పిడి శ్రీనివాసులు, ఫుట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండల వెంకటరాములు, జోగులాంబ గద్వాల జిల్లాలోని వివిధ మండలాల సీనియర్ క్రీడాకారులు, ప్రస్తుత క్రీడాకారులు హాజరయ్యారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

మహబూబ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి

మహబూబ్‌నగర్/హన్వాడ, జనవరి19 ప్రభాతవార్త: క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని మహబూబ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని వేపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో మహబూబ్ నగర్‌జిల్లా వ్యాప్తంగా 32 క్రికెట్ జట్లు పాల్గొనగా ఆదివారం విజేతలకు దాతలు మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, కోస్గి యాదయ్య, ఖాజయ్యగౌడ్ బహుమతులు ప్రదానం చేశారు. మొదటి విజేత జట్టు మహబూబ్‌నగర్‌కు చెందిన డీజే రాజు టీమ్‌కు రూ.30000 నగదు ట్రోఫీ, రెండవ విజేత గ్రామానికి చెందిన వేపూర్ అంబెడ్కర్ యువజన సంఘంకు రూ.15000 నగదు, ట్రోఫీ అందించారు. ఈ కార్యక్రమం వేపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంకం యాదవరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. మహేందర్, జిల్లా నాయకులు టంకర కృష్ణయ్య, జి. భీమయ్య, వి. అచ్చన్న, ఎం.డి షరీఫ్, కె. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న బెక్కరి అనిత

కొత్తకోటలో ఘనంగా వేమన జయంతి

కొత్తకోట జనవరి 19 ప్రభాతవార్త : కొత్తకోట మండల కేంద్రంలో ఆదివారం రాఘవేంద్ర దేవాలయం దగ్గర యోగివేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. రెడ్డి జేఏసీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కొత్తకోట పురవీధుల్లో పల్లకి సేవతో ఊరేగింపు నిర్వహించారు. యోగివేమన తన పద్యాల ద్వారా సమాజంలోని రుగ్మతలను పద్యంలో తూర్పున బట్టి సామాజిక చైతన్యానికి అక్షరాన్ని నిలిపి ప్రజల ముందుంచి అజ్ఞానాన్ని పటాపంచలు చేసి ప్రజల హృదయాలకు పద్యాలతో అలరించి స్పష్టమైన భాషలో సూటిగా సత్యాన్ని వెలిబుచ్చి శక్తివంతమైన మాట జనహృదయాలలో దిష్టివేసి సామ్యవాదాన్ని దాటి చెప్పిన ప్రజాకవి అని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి జేఏసీ నాయకుడు పైల హరినాథరెడ్డి, మధుకర్ రెడ్డి, నాగ్యా నాయక్, సిడిసి చైర్మన్ గొల్ల బాబు, వేముల శ్రీనివాస్ రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, రావుల కర్ణాకర్ రెడ్డి, బూత్కూర్ కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, ఎం,చంద్రశేఖర్ రెడ్డి నాగిరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, పురుషోత్తం శెట్టి, గోకరయ్య, తదితరులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

మల్దకల్ జడ్పీ హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మల్దకల్ జనవరి 19 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని 1975-76 లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. 1975-76 లో చదివిన పూర్వ విద్యార్థులు సమావేశం ఏర్పాటు చేసి వారికి బోధించిన గురువులను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు గురువులు ప్రభావతి, జానకిరాములు, రామిరెడ్డి, కృష్ణారెడ్డి, సవరన్న, లక్ష్మన్నలు మాట్లాడుతూ తమ శిష్యులు ఉన్నత స్థానంలో ఉండి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా పలువురు శిష్యులు మాట్లాడి తమ అనుభవాలు తెలిపారు. అనంతరం జడ్పీ హైస్కూల్ సైన్స్ ల్యాబ్‌కు రూ.1.50 లక్ష విలువచేసే సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేష్ పూర్వ విద్యార్థులు నాగరాజు, జనార్దన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, తిమ్మప్ప, సురేందర్ రాజశేఖర్, గోపాల్, కాంతారెడ్డి, గిరిజా కుమారి, సంధ్యారాణి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో గురువులకు పూర్వవిద్యార్థుల సన్మానం

మాల మహానాడు జాతీయ అధ్యక్షున్ని అరెస్టు చేయాలి

ఆత్మకూరు జనవరి19 ప్రభాతవార్త : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిని తక్షణమే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదివారం రోజు ఆత్మకూర్ సీఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్ లకు ఫిర్యాదు చేశారు.ఈమేరకు వారు పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ గడచిన 30 సంవత్సరాలుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మాదిగలకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం నిర్వహిస్తున్న మందకృష్ణ మాదిగ పై మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తో పాటుగా పలువురు నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. మాదిగ అని చెప్పుకోవడానికి సిగ్గుపడుతున్న తరుణంలో నేను మాదిగనే అంటూ సగర్వంగా చెప్పుకునే స్థాయికి మాదిగలను తీసుకొచ్చిన ఘనత మందకృష్ణ మాదిగ దక్కుతుందని వారు కొనియాడారు. మరో మారు మందకృష్ణ మాదిగ పై అనిత వ్యాఖ్యలు చేస్తే తీవ్రస్థాయిలో పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అజపాక లక్ష్మణ్ ,దండు శ్రీనివాసులు ,ఎనుముల సోంబాబు ,టీ జానకి ,రాములు ,పిన్నంచర్ల మాసన్న ,వెంకటన్న తదితరులతో పాటుగా పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఫిర్యాదు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎద్దుల రాములు దశదిన కర్మకు హాజరైన చిన్నారెడ్డి

పెబ్బేరు జనవరి 19 ప్రభాతవార్త : పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన ఎద్దుల రాములు పెబ్బేరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ సాయినాథ్ మామ మరణించిన విషయం తెలిసిందే ఆదివారం వారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటం వద్ద నివాళులర్పించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, రాంపురం సహదేవుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు మన్యం, వల్లపురెడ్డి రణధీర్ రెడ్డి, తోమ్మాలపల్లె కృపాకర్ రెడ్డి, నరేందర్, మహేశ్వర్ రెడ్డి, శివ ప్రసాద్ గౌడ్ ,పాతపల్లి చంద్రశేఖర్, సాయి రెడ్డి, దాసరాజుల బాస్కర్, రాజ నాయక్ ఎల్లస్వామి, బొట్టు శ్రీను, జగదీశ్వర్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లెల చిన్నారెడ్డి

ఘనంగా యోగి వేమారెడ్డి జయంతి వేడుకలు

ఉప్పునుంతల, జనవరి 19 ప్రభాతవార్త: ఉప్పునుంతల మండల రెడ్డి భవనంలో రెడ్డి రాజు (యోగి) వేమారెడ్డి జయంతి వేడుకలు ఆదివారం మండల కేంద్రమైన ఉప్పునుంతల రెడ్డి భవనంలో మండల రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు కట్ట చిన్న జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రజా కవి, సంఘ సంస్కర్త, సమాజాన్ని చైతన్యం చేయడానికి యోగిగా మారిన వేమన సరళమైన మన యాస, భాషలో పద్యాలు రచించిన మహనీయుడని మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు కట్ట జనార్దన్ రెడ్డితో పాటు పలువురు ఆయన సేవలు కొనియాడారు. అనంతరం రెడ్డి రాజు యోగి వేమారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు కట్ట చిన్న జనార్దన్ రెడ్డి, యశోద ఫంక్షన్ హాల్ ప్రొ॥ డా. కొత్త చిన్న జంగిరెడ్డి, కొత్త అచ్యుతారెడ్డి, కొరటికల్ చంద్రశేఖర్ రెడ్డి, తుమ్మల శ్రీనివాస్ రెడ్డి, కట్ట మల్లారెడ్డి, గంగుల అమరేందర్ రెడ్డి, మహిళా రెడ్డి సంఘం సభ్యురాలు రాగి సుమతి, పెద్ది రెడ్డి సునీత, కట్ట పార్వతమ్మ, రామచంద్రమ్మ,లక్ష్మమ్మ, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా నిధుల మంజూరు

మల్దకల్ జనవరి 19 ప్రభాతవార్త : ఆదివారం మల్దకల్ మండలం లోని రైతు బరోసా నిధుల మంజూరు కొరకు తాటికుంట, కుర్తిరావుల్ చెరువు, శేషంపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి గ్రామాలలో తిరిగి వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను ,గ్రామాలలో ప్లాట్స్‌గా గుర్తించిన భూములని, నాన్ అప్రూవల్ ప్లాట్స్‌ని గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఖాజాభాష, మండల సర్వేయర్ శేఖర్, రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయ భూములకే రైతు భరోసా

పెబ్బేరు జనవరి 19 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించే సర్వేను ఆదివారం అదనపు కలక్టర్ పెబ్బేరు, శ్రీరంగపూర్ మండలాల్లో పర్యటించి తనిఖీ చేశారు. అర్హులైన రైతు కుటుంబాలకు మాత్రమే రైతు భరోసా ఇచ్చేందుకు జి.పి.ఎస్, జియో ట్యగింగ్ యాప్ ల ద్వారా వ్యవసాయ యోగ్యం లేని భూములు అనగా లే అవుట్ ప్లాట్లు, ఇరిగేషన్, రోడ్డు కొరకు సేకరించిన భూములు, ఇప్పటికే ఇళ్ళు నిర్మించుకున్న స్థలాలు, పారిశ్రామిక స్థలాలను గుర్తించి రైతు భరోసా జాబితా నుండి తొలగించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఏ మాత్రం భూములు లేని ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం అందించే నిజమైన లబ్ధిదారులను నిబంధనల ప్రకారం ఈ సర్వేలో గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యే విధంగా ఇప్పటికే రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాను సుపర్ చెక్ చేసి ఎవరైనా అనర్హులు ఉంటే గుర్తించి జాబితా నుండి తొలగించాలని అధికారులను ఆదేశించారు. కొత్త రేషన్ కార్డుల జారికై జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. సర్వే మొత్తం జనవరి 20 లోపు పూర్తి చేయాలని, 21 నుండి నిర్వహించనున్న గ్రామ సభల పై గ్రామాల్లో వార్డుల్లో టాం టాం చేయించి ముందస్తు ప్రచారం చేయించాలని సూచించారు. శ్రీరంగాపురం తహశీల్దార్ రవీందర్, పెబ్బేర్ ఎమ్మార్వో లక్ష్మి, పెబ్బేర్ మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు, ఎంపీడీఓ రవీందర్, శ్రీరంగాపూర్ ఏఓ హైమావతి, పెబ్బేర్ అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ మున్న, సిబ్బంది రాధాకృష్ణ, లక్ష్మికాంత్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సర్వే త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు

సర్వే వివరాలు అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్

శ్రీరంగాపూర్‌లో అధికారులతో సమావేశమైన కలెక్టర్

మతసామరస్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఆత్మకూరు జనవరి 19 ప్రభాతవార్త : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో మతకలోహాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అలాంటి కుట్రను తిప్పికొడుతూ రాష్ట్ర ప్రభుత్వం మతసామరస్యానికి కట్టుబడి పని చేస్తుందని రాష్ట్ర కల్లుగీతా విభాగం చైర్మన్ కేశం నాగరాజు గౌడు వెల్లడించారు. ఆదివారం రోజు ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో ఏబి ఎరువు సలీం చర్చి 45 వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మతసామరస్యాని కోసం తినలేని కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రభుత్వం మైనారిటీలకు పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. గడచిన 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎలాంటి మత ఘర్షణలు చెలరేగకుండా ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీలు గుర్తించి ప్రభుత్వానికి చేయూతనిందించాలని ఆయన అన్నారు. ఖానాపూర్ గ్రామంలోని చర్చి అభివృద్ధి కోసం మఖ్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఐదు లక్షల నిధులతో అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లుగా ఆయన తెలిపారు. అంతేకాకుండా చర్చి ఆవరణలో తన సొంత నిధులతో చర్చ అభివృద్ధి కోసం పనులు చేపట్టనున్నట్లుగా నాగరాజు గౌడు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన క్రైస్తవ సోదరులు చిన్నయ్య, రవీందర్, వంశీ తదితరులతో పాటుగా పలువురు మత పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఖానాపూర్ గ్రామంలోని చర్చిలో ప్రసంగిస్తున్న కల్లుగీత విభాగం రాష్ట్ర చైర్మన్ నాగరాజు గౌడ్

పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రావుల

కొత్తకోట జనవరి 19 ప్రభాతవార్త : దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో పలు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. ముందుగా కానాయపల్లి స్టేజి దగ్గర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్కల శాంతన్న ఏర్పాటు చేసిన శ్రీ రాజరాజేశ్వరి ట్రేడర్స్ షాపును సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కానాయపల్లి తండాలో ఇటీవల చనిపోయిన రూప్ల నాయక్ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిదంగా కానాయపల్లి గ్రామంలో బైండ్ల లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతురాలికి నివాళ్లు అర్పించారు. అలాగే బిసి సంఘం నాయకులు భీమన్నా నాయుడు తల్లి ఇరుపునూరి అబ్దులామ్మ చనిపోవడంతో కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అలాగే బిఆర్ఎస్ కార్యకర్త జంగిడి రాజు తల్లి గుండెపోటుతో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అదేవిదంగా ఇటీవల రోడ్ ప్రమాదంలో వడ్డే ఆంజనేయులు కొడుకు కూతురు చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి అన్ని విషయాల్లో ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు నెహ్రూ, కౌన్సిలర్ నాగన్న, మాజీ సర్పంచ్ యాదయ్య సాగర్, నరోత్తమ్ రెడ్డి, మురళీదర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రమేష్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, భరత్ రెడ్డి, శేఖర్ గౌడ్, రవీందర్ గౌడ్, నక్కల శాంతన్న, సాయిలు, కుర్మయ్య, హోటల్ రాజు, బక్క గోవర్ధన్, వడ్డే రాములు, అంజన్న, వెంకటేష్ సాగర్, బాజ గిరన్న, డీలర్ శ్రీను, మురళి, ధనుష్, ఇశ్రాయిల్,నక్కల చిన్న నర్సింహా, కొత్త నర్సింహా, రాములు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రావుల

సిపిఐఎం నాలుగో మహాసభల పోస్టర్లు విడుదల

కొత్తకోట జనవరి 19 ప్రభాతవార్త : మదనపురం మండల కేంద్రంలో ఆదివారం సిపిఐఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల పోస్టర్ ను సిపిఎం మండల కార్యదర్శి వెంకట రాములు ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతయని తెలిపారు. మహాసభల సూచికంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోస్టర్ రిలీజ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అని తెలిపారు. జనవరి 25 తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ ఉంటుందని ఈ యొక్క మహాసభలకు సిపిఎం కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బుందాకారత్, కామ్రేడ్ బి వి రాఘవులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకత్వం పాల్గొంటున్నారని తెలిపారు. సిపిఎం తెలంగాణ రాష్ట్రంలో మూడు సంవత్సరాల కాలంలో జరిగిన ఉద్యమాలు సమీక్షించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడానికి ఈ నాలుగు రోజులపాటు ప్రజా సమస్యలు కూలీలు, రైతుల కార్మికుల సమస్యలు చర్చించి కార్యాచరణ రూపొందించి భవిష్యత్తు ఉద్యమాలను నిర్మించడానికి ఈ మహా సభలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు చిరంజీవి, చెన్నయ్య, మణి వర్ధన్, వెంకటేష్, మొగిలి, హమాలీలు నాగరాజు, తిరుపతయ్య, బుచ్చన్న, సవరయ్య తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం మహాసభల పోస్టర్ ను విడుదల చేస్తున్న నాయకులు

పకడ్బందీగా వ్యవసాయేతర భూముల గుర్తింపు

కోళ్ల ఫామ్ షెడ్లు, చెరువులు, కళ్ళం దొడ్లు, ఇళ్ల స్థలాలు రోడ్లను గుర్తిస్తున్న రెవెన్యూ అధికారులు

ఇటిక్యాల, జనవరి 19 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి రైతులకు రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ.6వేలు రైతులకు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ వ్యవసాయేతర భూములు అనగా పట్టా భూమిలో కోళ్ల ఫామ్ షెడ్డు ఏర్పాటు, చేపల చెరువులు, ఇండ్ల నిర్మాణం, కళ్ళం దొడ్లు, రోడ్లు ఇలాంటి భూములకు రైతు భరోసా పథకం అమలు చేయడం లేదని అలాంటి వాటిని గుర్తించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో మూడు రోజులుగా గ్రామాలలో రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు పర్యటిస్తూ పకడ్బందీగా వ్యవసాయేతర భూములను గుర్తిస్తుండగా ఇలా గుర్తించిన భూముల వివరాలను సర్వే నంబర్లు ఆధారంగా గ్రామ సభల్లో కూడా రెవెన్యూ అధికారులు ప్రకటించనున్నారు. ఇలాంటి వాటికి రైతు భరోసా పథకం అమలు కావని కూడా సభలోనే చదివి వినిపించనున్నారు. వ్యవసాయేతర భూముల గుర్తింపు కోసం ఇటిక్యాల తాహసిల్దార్ నరేందర్, ఎర్రవల్లి తహసిల్దార్ నరేష్, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, మండల వ్యవసాయ అధికారి రవికుమార్, గ్రామాల ఏఈవోలు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు పర్యటించి జాబితా తయారు చేస్తున్నారు. అంతేకాక కోళ్ల ఫామ్ షెడ్డులు, కళ్ళం దొడ్లు, చేపల చెరువులు, పట్టా భూమిలో ఇండ్ల నిర్మాణం, రోడ్లు, ప్రభుత్వ భూములను గుర్తించే పనిలో రెవెన్యూ అధికారులు గ్రామాలలో పర్యటిస్తున్నారు. ఇప్పటికే వ్యవసాయేతర భూములను 200 ఎకరాలకు పైగా గుర్తించామని మరో 50 ఎకరాలకు పైగా తేలవచ్చని తాహసిల్దార్ నరేందర్ తెలిపారు.

వ్యవసాయే తర భూమి కల్లం దొడ్డిని పరిశీలిస్తున్న తహసిల్దార్ నరేందర్,ఆర్ ఐ భీమ్సేన్ రావు

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహాసభల గోడపత్రిక, కరపత్రాలు విడుదల

నారాయణపేటటౌన్, జనవరి 19 ప్రభాతవార్త : భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సిపిఎం)రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా 25వతేదీన సంగారెడ్డి జిల్లాకేంద్రంలో నిర్వహించే బహిరంగసభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జీ వెంకట్రామిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తాలో మహాసభలగోడ పత్రికలను,కరపత్రాలను విడుదలచేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రసమగ్రాభివృద్ధి కోసం రాష్ట్రభవిష్యత్తు కోసం సకల జనుల సంక్షేమ కోసం జరిగే సిపిఎం రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.అసమానతలు లేని సమాజంకోసం నిరంతరం పోరాడుతూ అణగారిన జాతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఎం మాత్రమేనన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని భూమిలేని పేదలందరికీ భూమి పంపిణీచేయాలని,వారి సమగ్ర అభివృద్ధికోసం ప్రభుత్వాలు కృషిచేయాలని డిమాండ్ అన్నారు.ఈమహాసభలకు సిపిఎంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకారత్,బీవీ రాఘవులు సహా రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని అన్నారు. 25నుండి 28వరకు 4రోజుల పాటు మహాసభలు జరుగుతాయని ఈ మహాసభలలో గత పోరాటాలను సమీక్షించి భవిష్యత్ పోరాటాలకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. 25వతేదీన సంగారెడ్డి పట్టణములో పీఎస్ఆర్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం వెంటనే ప్రారంభించాలన్నారు. జిల్లాలో కోటకొండ, పహాడ్, కాన్‌కుర్తి గ్రామలను వెంటనే మండలాలుగా ప్రకటించాలన్నారు.ఈబహిరంగసభకు నారాయణపేట జిల్లాలోని ప్రజలు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని,మహాసభల నిర్వహణకోసం ప్రజలు తమ ఆర్థిక సహకారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు గోపాల్,బాల్‌రాం,అంజిలయ్యగౌడ్,సీపీఎం జిల్లానాయకులు కాశప్ప,నరహరి,పవన్ తదితరులు పాల్గొన్నారు.

గాయత్రీ మహాయజ్ఞము

యజ్ఞంలో పాల్గొన్న దంపతులు

జడ్చర్ల,జనవరి 19 ప్రభాతవార్త: జడ్చర్ల విద్యానగర్ కాలనీలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆరో వార్షికోత్సవం సందర్భంగా ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో లక్ష్మి సూక్తసహిత గాయత్రీ మహాయజ్ఞము తదుపరి అమ్మవారికి కుంకుమార్చన అభిషేకము నిర్వహించారు. భక్తులకు అధిక సంఖ్యలో పాల్గొని నైవేద్యాలు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో ప్రాణేష్ శర్మ విశ్వహిందూ పరిషత్ మాతృ శక్తి మూర్తి లావణ్య, ధర్మ జాగరణ సభ్యుడు రవీంద్ర చారి, చిరంజీవి, ఆర్య సమాజ్ సభ్యులు విజయకుమార్, దయా మందిర్‌కృష్ణయ్య, నరసింహులు , రాజు, లవ కుమార్, ఆలయ నిర్వాహకులు గోనెల రాధాకృష్ణ గౌడ్, సంఘం సభ్యులు జగన్ గౌడ్, చిన్న వెంకటేశ్ గౌడ్,వెంకటేష్ గౌడ్, వేణుగోపాల్ గౌడ్, చెన్నయ్య, మల్లికార్జున, శశి, కుటుంబ సమేతంగా కాలనీ వాసులు మహిళలు పాల్గొన్నారు.

నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

ఇటిక్యాల,జనవరి 19 ప్రభాతవార్త: మండల పరిధిలోని శివనంపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రాజారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పుల లక్ష్మినారాయణ రెడ్డి, అల్లంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి, పెద్దదిన్నే మాజీ ఎంపిటిసి సోమిరెడ్డి, సుధాకర్ రెడ్డి ఆయన భౌతిక కాయానికి పూలమాలలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు..

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్సై

వాహనాల తనిఖీ చేస్తున్న ఎస్సై

నారాయణపేట టౌన్, జనవరి 19 ప్రభాతవార్త : వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పెండింగ్ చలాన్ లను చెల్లించాలని ఎస్సై రేవతి అన్నారు. ఆదివారం నారాయణపేట పట్టణంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. చలాన్‌లను పరిశీలించి పెండింగ్ వున్న చలాన్‌లను వాహనదారుల నుండి వసూలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన అన్ని రకాల పత్రాలు అందుబ

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేస్తున్న రావుల కర్ణాకర్ రెడ్డి

కొత్తకోట జనవరి 19 ప్రభాతవార్త : కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన బాధి త కుటుంబాలకు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నేత రావుల కర్ణాకర్ రెడ్డి ఆర్థికసాయం చేశారు. ముందుగా బైండ్ల లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. ఆదివారం దశదిన కర్మకు రావుల కర్ణాకర్ రెడ్డి హాజరై నివాళ్లు అర్పించి కుటుంబాన్ని పరామర్శించి 5వేలు ఆర్థికసాయం చేశారు. అనంతరం బిసి సంఘం జిల్లా నాయకులు భీమన్నా నాయుడు మాతృమూర్తి ఇరుపునూరి అబ్బులామ్మ మృతి చెందడం పట్ల వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ కార్యకర్త జనంపల్లి సుధాకర్ ,తల్లి జనంపల్లి కుర్మక్క గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి 5 వేలు ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఇరుపునూరి గోకరయ్య, మాజీ ఎంపీటీసీ సంజీవుడు, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు శివ యాదవ్, కొత్త శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు

మక్తల్ ఎస్సై వై. భాగ్యలక్ష్మి రెడ్డి

మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మక్తల్, జనవరి 19 ప్రభాతవార్త : మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్లకు వాహనాలను నడిపేందుకు ఇస్తే కఠిన చర్యలు తప్పవని, వాహన యజమానితో పాటు తల్లిదండ్రుల పై కూడా కేసు నమోదు చేస్తామని మక్తల్ ఎస్సై వై. భాగ్యలక్ష్మి రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత మాసో త్సవాల్లో భాగంగా ఆదివారం మక్తల్ పట్టణంలో వాహన తనిఖీలను చేపట్టి వాహనదారులకు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంగ్ రూట్లో వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నడపకూడదు అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున దీన్ని నివారించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వాహనదారుడు తమ వెంబడి డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆర్‌సి పత్రాలను తీసుకురావాలన్నారు. ఆటోలు, జీపులు, ప్రైవేట్ వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదన్నారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్‌లను విధిగా క్లియర్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై 2 ఆచారి, సిబ్బంది బలరాం, మనోహర్, చంద్రశేఖర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి వనాన్ని తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి :మాజీ ఎంపీపీ

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ

ఖిల్లాఘణపురం జనవరి 19 ప్రభాతవార్త : మల్కిమియన్ పల్లి గ్రామంలో ఆదివారం గ్రామానికి చెందిన కొందరు పల్లి ప్రకృతి వనంలో 150 వరకు చెట్లను నరికి వేశారని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్ అన్నారు. ఆదివారం పల్లి గ్రామంలోని పల్లెపార్కు వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ నాలుగు ప్రభుత్వ స్థలములో 9 గంటలకు పల్లె ప్రకృతి వనం అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని. ఇదే సర్వే నంబర్లు పార్కుకు రెండు వైపులా ప్రభుత్వ స్థలాలు ఉన్నా కూడా అక్కడ అధికార పార్టీ నాయకులు కబ్జాలో ఉన్నారని పల్లెపార్కులు తొలగించి ఇక్కడ జిపి భవనం నిర్మించడానికి ఎమ్మెల్యే చేత శంకుస్థాపన చేయించారని ఇది మంచి పద్ధతి కాదని చెప్పారు. దేవాలయానికి ఆనుకుని ఉన్న పల్లెపార్కు భవిష్యత్తులో గ్రామానికి అనేక అవసరాలకు అందుబాటులో ఉంటుందని ఇక్కడ కాకుండా సర్వేనెంబర్ నూట 82లో కూడా ప్రభుత్వ స్థలం ఉన్నట్లు తెలుస్తోందని అక్కడైనా జిపి భవనం నిర్మించవచ్చని అధికార పార్టీ నాయకులు పట్టుబట్టి మార్పులు తొలగించి ఇక్కడే జిపి భవనం నిర్మించాలని అధికారులపై ఒత్తిడి తేవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి కల్పించుకొని పల్లె ప్రకృతి వనాన్ని కాపాడి మరోచోట సిపి భవనం నిర్మించే ఏర్పాటు చేయాలన్నారు.

లక్ష డప్పుల మహా ప్రదర్శన సన్నాహక సమావేశం

లక్ష డప్పుల సన్నాహక సమావేశంలో నాయకులు

నవాబుపేట, జనవరి 19 ప్రభాతవార్త : ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు లక్ష డప్పుల వేయి గొంతుకల మహాసభకు ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరుగు వేల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా ఆదివారం సన్నాహక డప్పుల ప్రదర్శనకు నవాబుపేట మం డలంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. లక్ష డప్పులు వేయి గొంతుకలు సభను విజయవంతం చేయడం కోసం ఆదివారం మండల కేంద్రంలో డప్పుల ప్రదర్శన ఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సీనియర్ కొండాపూర్ శాంతన్న, మండల ఇంచార్జ్ అధ్యక్షులు కోస్గి శంకర్, జిల్లా ఎమ్మార్పీఎస్ డప్పు కళాకారుల అధ్యక్షులు రొట్టె శేఖర్, ఉపాధ్యక్షులు వన్నాడ ప్రవీణ్, తోకల గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి వాడాల కృష్ణ మాదిగ, మండల నాయకులు కన్మకల్ శేఖర్, మాజీ సర్పంచ్ ఆశన్న, సీనియర్ నాయకులు బక్క బాలయ్య, నరేష్, కేశవులు తదితర నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం నవాబుపేట మండలం దండోరా డప్పుల సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. ఫిబ్రవరి 7న జరగబోయే సభను విజయవంతం చేయాల్సిందిగా కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఈ సమావేశంలో కోరారు.

అపూర్వ కలయికతో ఆత్మీయ సమ్మేళనం

గోల్డెన్ జూబ్లీ వేడుకలు జరుపుకున్న పూర్వపు విద్యార్థులు

కోయిల్ కొండ, జనవరి 19 ప్రభాతవార్త : నాటి బాల్యమిత్రులు ఒకే వేదిక దగ్గర చేరిన వేళ ఆప్యాయతతో పలకరింపులు ఆరోగ్య క్షేమ సమాచారాల గురించి తెలుసుకోవడం సుదీర్ఘ కాలం తర్వాత కలుసుకున్న పూర్వపు విద్యార్థులు ఆలింగనం చేసుకుంటూ ఆనంద భాష్పాలు రాలుచుతూ నాటి బాల్యమిత్రులు కొంతమంది ఉద్యోగాల్లో రాణిస్తూ పదవి విరమణ చేసిన వారు కొంతమంది ఉంటే, మరికొంతమంది, రాజకీయ రంగాలలో దూసుకుపోయి ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవలు అందిస్తూ మరికొంతమంది వ్యాపారాలలో స్థిరపడుతూ జీవన గమ్యాన్ని కొనసాగిస్తూ ఒకే వేదిక దగ్గర చేరుకున్న 1975, 1976 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వపు విద్యార్థులు మండలంలోని గార్లపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆదివారం గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అపూర్వ కలయికతో ఆత్మీయ సమ్మేళనం గావించి తమకు విద్యనందించిన పూర్వపు ఉపాధ్యాయుల కు పాదాభివందనాలు చేస్తూ పూలమాలలతో, శాలువాలతో ఘన సన్మానం చేశారు. బాల్యంలో చదువుకున్న పూర్వపు విద్యార్థులంతా ఒకే వేదిక దగ్గర చేరుకున్న సందర్భంగా గత స్మృతులను నెమరు వేసుకున్నారు. తమకు విద్యనందించిన పాఠశాలకు బీరువాను ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు సబిత, జయమ్మ, యాదమ్మ, ప్రేమలీల, శోభ, లలిత, భాగ్యమ్మ, సుమతి, డి.వెంకట్ రెడ్డి, శ్రీనయ్య, భీమన్న, పాండరి, చెన్నప్ప, డా.రామ్‌రెడ్డి, పి వెంకట్ రెడ్డి, షబ్బీర్, ఉమర్, రాములు, కోటయ్య, నారాయణ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

పెబ్బేరు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

సిసిఎల్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పిపిఎల్ క్రికెట్ నీ ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే

పెబ్బేరు జనవరి 19 ప్రభాతవార్త : పెబ్బేరు మండల కేంద్రంలో నిర్వహించిన చెలిమిళ్ళ ప్రీమియర్ లీగ్ (సిసిఎల్) క్రికెట్ పోటీల విజేతలకు ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బహుమతి ప్రధానోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కాసేపు క్రీడాకారులతో క్రికెట్ ఆడి యువకులను ఉత్సాహపరిచారు.

క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

పెబ్బేరు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కార్యాలయం పీజేపీ ప్రక్కనగల క్రీడా మైదానంలో శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి మాత ఉత్సవాల సందర్భంగా నిర్వహించే పెబ్బేర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను (పిపిఎల్) ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలను అందరూ స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని గెలుపు ఓటములు ప్రతి ఒక్కరికి సహజమని ఓటమి చెందిన వారు మరింత కసిగా ఆడి వారి వారి ప్రతిభను నిరూపించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పెబ్బేరు మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు శివ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా కేకును కోసి బాబుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

డాక్టర్ వేణుగోపాల్ ను పరామర్శించిన ఎమ్మెల్యే

పెబ్బేరు మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ వేణుగోపాల్ ఇటీవల గుండెకు శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధితుడి ఇంటికి ఆదివారం వెళ్లి పరమార్శించారు. సందర్భంగా ఆయన బాధితుడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యపరమైన సహాయ సహకారాలు అందిస్తానని కుటుంబసభ్యులకు భరోసా కల్పించారు. వాలీబాల్ గ్రౌండ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పెబ్బేరు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ స్థలంలో నూతనంగా నిర్మించిన వాలీబాల్ క్రీడ మైదానాన్ని ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. వాలీబాల్ క్రీడాకారులతో కొంతసేపు ఆట ఆడారు క్రీడలతో జాతీయస్థాయి గుర్తింపునుపొందవచ్చునని, యువకులు ఉన్నత విద్య ఉపాధితో పాటు క్రీడలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. పెబ్బేరు మండల కేంద్రంలోని 1వ వార్డు కౌన్సిలర్ అక్కమ్మ భర్త మంద బాబు గత కొంతకాలంగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఇటీవలే శాస్త్ర చికిత్స చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు ఎల్లస్వామి, అశ్విని సత్యనారాయణ, అక్కమ్మ, డైరెక్టర్ మోతే రాముడు, నాయకులు రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, యాపర్ల రాంరెడ్డి, రాముల యాదవ్, చెలిమిళ్ళ రాములు, కావాలి గోవిందు, సత్యనారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి వనాన్ని తొలగించి అక్కడే జిపి భవనం నిర్మిస్తాం

మీకు ఇష్టం వచ్చిన చోట చెప్పుకోండి అధికార నాయకుల హెచ్చరిక

పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న గ్రామస్తులు ఎంపీడీఓ

ఖిల్లాఘణపురం జనవరి 19 ప్రభాతవార్త : పల్లె ప్రకృతి వనాన్ని తొలగించి అక్కడే జిపి భవనం నిర్మిస్తామని ఎక్కడైనా ఫిర్యాదు చేసుకోండి అని అధికార పార్టీ నాయకుల హెచ్చరికలు మండల పరిధిలోని మల్కిమియాన్ పల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డి పల్లె ప్రకృతి వనం ప్రాంతంలో గ్రామపంచాయతీ భవనం ఏర్పాటు కోసం శంకుస్థాపన చేశారు. విషయం తెలుసుకున్న కొంతమంది గ్రామస్తులు పల్లె ప్రకృతి వనం తొలగించకుండా పార్కుకు రెండు వైపులతో పాటు 182 సర్వే నెంబర్లు ఉన్న ప్రభుత్వ స్థలంలో జిపి భవనం నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. జిపి భవనం అక్కడే నిర్మించాలని పట్టుబట్టిన అధికార పార్టీ నాయకులు ఆదివారం ఉదయం పది గంటల ప్రాంతంలో ఏడు మంది గ్రామస్తులు గుడ్డలతో పల్లె ప్రకృతి వనాన్ని సగభాగం తొలగించారు. దాదాపు 150 చెట్లు నరికి వేశారు. స్థానిక ఎంపీడీఓ వెంకటాచారికి విషయం చెప్పడంతో ఎంపీడీఓ పల్లెపార్కును సందర్శించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళ్లారు. మండల స్థాయి నాయకుడు ఎంపీడీఓలు పంచాయతీ సెక్రెటరీని బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఎంపీడీఓ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. గ్రామానికి చెందిన యువకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు తీసుకు వెళ్లారు. పల్లెపార్కులు ధ్వంసం చేసిన వర్గం కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు

దేశాభివృద్ధిలో ఎల్ఐసి ఒక అద్భుతమైన పాత్రను పోషిస్తుంది

సమావేశంతో మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు

గద్వాల జనవరి 19 ప్రభాతవార్త : లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ ఐ సి) సంస్థ దేశాభివృద్ధిలో ఒక అద్భుతమైన పాత్ర పోషిస్తుందని ఎల్ ఐ సి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు అన్నారు. గద్వాల్ ఎల్ఐసి ఆఫీస్ ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ జనవరి 19, 1956 భారత దేశ చరిత్రలో లిఖించదగిన రోజు అని, జీవిత భీమా జాతీయకరణ కొరకు వేసిన మొదటి అడుగు ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోయిందన్నారు. ఆర్డినెన్స్ ద్వారా భారతదేశంలోని అన్ని భీమా సంస్థల నియంత్రణ వ్యాపారం నిర్వహణ ప్రభుత్వ యొక్క చేతిలోకి వచ్చిందని, 1956లో ప్రారంభమైనప్పటి నుండి కోట్లాదిమంది భారతీయులు విశ్వాసాన్ని, ఆదరాభిమానాలను ఎల్ఐసి సంస్థ పొందుతుందన్నారు. నేడు కోట్లాదిమంది భారతీయులు ఎంపిక చేసుకున్న భీమా సంస్థగా నిలిచిందని అంతేకాకుండా సమాజంలో పొదుపును దేశ నిర్మాణ కార్యకలాపాల కోసం తరలించి దేశాభివృద్ధిలో ఎల్ఐసి ఒక అద్భుతమైన పాత్రను పోషిస్తుందన్నారు. అలాగే ఆవిర్భావ లక్ష్యాలను అద్భుతంగా నెరవేసిందని ప్రైవేట్ సంస్థలు వచ్చి రెండు దశాబ్దాలు దాటిన తర్వాత కూడా మన ఎల్ఐసి జీవిత భీమా వ్యాపారంలో అగ్రగామిగా సంస్థగా ఉందంటే నిబద్ధతగా పనిచేస్తున్న ఉద్యోగులు, అహర్నిశలు శ్రమిస్తున్న ఏజెంట్ మిత్రులు, మార్కెటింగ్ సిబ్బంది ఎల్లప్పుడూ మన వెన్నంటే ఉన్నారని, ఈ దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలలో బలపరిచే మేధావులు ప్రధాన కారణం కోట్లాదిమంది జీవితాలలో వెలుగు నింపుతున్న మన ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసి మరింత బలోపేతానికి మనము ప్రతిజ్ఞ చేసుకొని పునరంకితం అవుదాం అని ఆయన అన్నారు. అంతేకాకుండా మన ఎల్ఐసి సంస్థ టోటల్ అసెట్స్ రూపాయలలో 52 లక్షల 85 వేలు 503. 16 కోట్లు టోటల్ లైఫ్ ఫండ్ 44,31,416.08 కోట్లు 31 మార్చ్ 2024 వరకు ఎల్ఐసి అసెట్స్ 51,21,417.33 కోట్లు మనదేశంలో ఎల్ఐసి ఏజెంట్స్ మొత్తంగా 14లక్షల 14, వేలు 743 మిత్రులు పని చేస్తున్నారన్నారు. మనదేశంలో ఎల్ఐసి సంస్థలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులు 98,661 మనదేశంలో గవర్నమెంట్ సెక్టార్లలో మన ఎల్ఐసి సంస్థ పెట్టుబడి పెట్టిన రూపాయలు అక్షరాల 34,78,020 కోట్లు అని, మనదేశంలో ఎల్ఐసి పాలసీదారులుగా 30 కోట్ల మంది ఉన్నారన్నారు. అలాగే మన బ్రాంచ్ ఘనతను బాంబేలో ఉన్నటువంటి సెంట్రల్ ఆఫీస్‌లో లిఖించే విధంగా వ్యాపారాన్ని తీసుకురావాలని బంగి రంగారావు కోరారు.

బీఎస్ ఆనంద్ సేవలు మరువలేనివి :మాజీ వీసి రమేష్ రాథోడ్

గద్వాల, జనవరి 19 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా మాజీ యువజన సర్వీస్, క్రిడలశాఖాధికారి బీఎస్ ఆనంద్ సేవలు మరువలేనివని పాలమూరు యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్, ప్రస్తుత ఉస్మానియా యూనివర్సిటీ స్పోర్ట్స్ డీన్ రాథోడ్ అన్నారు. ఆనంద్ రాష్ట్ర, జాతీయ స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత ఆనంద్ కు దక్కుతుందని ముఖ్య అతిథులు అన్నారు. రాష్ట్ర స్థాయిలో హోదాలో పనిచేసే వ్యాయామ, విద్యాబుద్ధికి సేవలు అందించి, విశేషంగా కృషి చేశారని వారు అన్నారు. తన జీవిత కాలం వ్యాయామ విద్యకి అంకితం చేశారన్నారు. ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రధానంగా గద్వాల జిల్లాలో వ్యాయామ విద్య అంటే బీఎస్ ఆనంద్ గుర్తుకొస్తాడని వారన్నారు. అలాగే డాక్టర్ బి.ఎస్. చేసిన సేవలకు గద్వాల జిల్లా పరిధిలో గాక రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు. జిల్లాలోని ఆయా క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, ఉత్తమ ఉపాధ్యాయుడి గా రాష్ట్రపతి అవార్డు గ్రహీత బీఎస్ రవికుమార్, ఏసీపీ కిరణ్ కుమార్, పాలమూరు యూనివర్సిటీ మాజీ వీసి రాథోడ్, గద్వాల జిల్లా ప్రైవేట్ పాఠశాలల యూనియన్ నాయకులు త్యాగరాజు, బీచుపల్లి, బాబు నాయుడు, ప్రగతి సవారన్న, పాల్ సుధాకర్, భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ లు కుమ్మరి శ్రీనివాస్లు, శంకర్, మహేష్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసులు, క్రాంతి, రంజిత్, శ్రీనివాస్ రెడ్డి, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు తిమ్మారెడ్డి, మాజీ అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి, బీజేపీ నాయకులు అయ్యపు రెడ్డి, ఎంఈఓ ప్రతాప్ రెడ్డి, న్యాయవదులు మనోహర్, మధుసూదన్ బాబు, సీనియర్ సిటిజన్ ఫోరం కన్వినర్ మోహన్ రావు, అచన్నగౌడ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు యూనుస్ పాషా, రమణ, నవీన్, ఆర్. మోహన్, రిటైర్డ్ డీప్యూటీ డి ఐఈ ఓ ఆంజినేయులు, ఎం ఈ ఓ కేవి రావు, వ్యాయమ ఉపాధ్యాయులు శ్రీనివాస్, బీసన్న, కొడంగల్ బాలరాజు, తదితరులు బీఎస్ ఆనంద్ కు ఘనంగా సన్మానం చేశారు.

సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

బాలానగర్,జనవరి19 ప్రభాతవార్త: బాలానగర్ మండలం పెద్దరేవల్లి గ్రామపంచాయతీ పరిధిలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ పనులకు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రస్తుతం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసే అభివృద్ధి కార్యక్రమాలను చూస్తే అర్థమవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు వెంకటయ్య, తిరుమలయ్య, రాఘవేందర్, కిష్టయ్య, మల్లేష్, యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా కొనసాగిన క్రికెట్ టోర్నమెంట్

మద్దూర్, జనవరి 19 ప్రభాతవార్త : ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని భునేడ్ గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని చిన్న వెంకటయ్య గౌడ్ స్మారక టెన్నిస్ టోర్నమెంట్ 11వ తేదీ నుండి కొనసాగాయి. ఆదివారం గెలిచిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి విజేత జట్టుకు రూ. 20వేల చెక్కును అదేవిధంగా రెండవ విజేతలకు రూజ10,000 చెక్కును మురారి గౌడ్ అందజేశారు. అదేవిధంగా కోట్ల మహేందర్ రెడ్డి విజేతలకు ట్రోఫీలను అందజేశారు ఆటను తిలకించడానికి అదేవిధంగా క్రీడాకారులకు అన్నదాన కార్యక్రమం శ్రీనివాస్ యాదవ్ చేపట్టారు. గ్రామస్తులు, క్రీడాకారులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డోనరోహణ కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రశేఖర్

నారాయణపేట టౌన్,జనవరి 19 ప్రభాతవార్త:నారాయణపేట పట్టణంలోని 3వవార్డు మాజీకౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య సోదరుడు జంగిటి వెంకటేష్ మనవడి డోలారోహణ కార్యక్రమానికి ఆదివారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ వెంట నారాయణ పేట పట్టణ ముదిరాజ్ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోనంగేరి హనుమంతు,పళ్ళ వెంకట్రాములు,18 వ వార్డు కౌన్సిలర్ గురులింగప్ప, చింతా వెంకటయ్య, సరాఫ్ నాగరాజు, గోపాల్‌తో బాటు తదితరులు ఉన్నారు.

రక్తదానం చేసిన జిల్లా యువశక్తి ఫౌండేషన్ మెంబర్

ధన్వాడ, జనవరి 19 ప్రభాతవార్త : మండలానికి చెందిన స్వప్న అనే గర్భిణీ స్త్రీ డెలివరీ కోసం నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. అనంతరం పరీక్షించిన వైద్యులు రక్తం తక్కువగా ఉందని వెంటనే ఎ నెగటివ్ బ్లడ్‌ను ఎక్కించాలని చెప్పడంతో ఉమ్మడి పాలమూరు జిల్లా బ్లడ్ బ్యాంకులలో మొత్తం వెతికి దొరకక పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనలో పడ్డారు. యువశక్తి ఫౌండేషన్ అండగా ఉంటుందనే విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్‌ని ఆశ్రయించినట్లు ఫౌండేషన్ జిల్లా ప్రెసిడెంట్ ప్రవీణ్ తెలిపారు. ప్రవీణ్ వెంటనే ఫౌండేషన్ మెంబెర్ గోపితో ఎ నెగటివ్ రక్త దానం చేసి గర్భిణీ స్త్రీకి అండగా నిలబడ్డారు.అదే విధంగా ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవాలని యువతకు పిలుపునిచ్చారు.పాప పుట్టడంతో కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్, గణేష్ శేఖర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పథకాల సర్వేకు ప్రజల సహకరించాలి : డిఆర్‌డిఓ పిడి ఓబులేష్

సర్వే ను పరిశీలిస్తున్న డిఆర్ డి ఓ పిడి ఓబులేష్

ఉప్పునుంతల,జనవరి 19 ప్రభాతవార్త:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలలో లబ్ధిదారుల ఎంపిక కొరకు నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సర్వేలకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని నాగర్‌కర్నూల్ జిల్లా డిఆర్‌డిఓ పిడి ఓబులేష్ సూచించారు. ఆదివారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ,ఇందిరమ్మఇళ్లకు సంబంధించి నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఓ పిడి మాట్లాడుతూ సర్వేల నిర్వహణ ద్వారా పథకాల అమలుకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు సహకరి స్తేనే సర్వే వేగవంతంగా పూర్తి అవుతుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ నాలుగు పథకాలు అర్హులైన ప్రతి ఇంటికి అందించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. సర్వే సిబ్బంది తాము నిర్వహిస్తున్న సర్వే సంబంధించిన వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. రైతు భరోసాకు సాగులో చేసుకునే భూములను నమోదు చేసుకునేందుకు రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు సంయ

వైద్య సాయం కోసం వచ్చే ప్రజలను రాజకీయలకు అతీతంగా చూడాలి

మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి

నారాయణపేట టౌన్, జనవరి 19 ప్రభాతవార్త : నారాయణపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సాయం కోసం వచ్చే నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండేందుకు సివిఆర్ భవన్‌లో ఆరోగ్య కోఆర్డినేటర్‌ను నియమించి బాధ్యతలు చేపట్టారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్ లో ఆరోగ్య కోఆర్డినేటర్ గా దామరగిద్ద మండలం లోకుర్తి గ్రామానికి చెందిన సాయికిరణ్ ముదిరాజును మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి నియమించారు. ఈ విషయాన్ని కుంభం శివకుమార్ రెడ్డి శనివారం సాయంత్రం వెల్లడించారు. ఇకనుండి నారాయణపేట నియోజకవర్గంలో రంగానికి సంబంధించిన పనుల కోసం వచ్చే ప్రజలను సాయి కిరణ్ పర్యవేక్షిస్తారన్నారు. సివిఆర్ భవన్ లో ఆరోగ్య కోఆర్డినేటర్ గా నియామకం చేసిన మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డికి సాయి కిరణ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు వైద్య పరంగా సాయం కోసం వచ్చేవారికి రాజకీయాలకు అతీతంగా పనులు చేసి పెట్టాలని, పార్టీలను పక్కన పెట్టాలని కోఆర్డినేటర్ సూచించారు. వైద్యరంగానికి సంబంధించిన సివిఆర్ భవన్‌లో ప్రత్యేక కోఆర్డినేటర్ నియమకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

అంగరంగ వైభోగంగా జంబూ సవారి

కృష్ణ, జనవరి 19 ప్రభాతవార్త : అంగరంగ వైభవంగా శ్రీ క్షీరలింగేశ్వర స్వామి జాతర మహోత్సవ ఉత్సవాలు జంబు సవారితో ఆదివారం ముగిశాయి. మండల కేంద్రంలోని వెలసిన క్షీర లింగేశ్వర స్వామి మహోత్సవాలు, 75వ పుణ్య తిథి వజ్రోత్సవాలు నిర్వహించారు. ఆదివారం అంగరంగ వైభవంగా గజరాజు మీద అంబారి ఉంచి అందులో వెండి క్షిరాలింగేశ్వర స్వామి విగ్రహాన్ని ఉంచి మఠం ఆవరణం నుంచి గ్రామ పురవీధులలో ఊరేగించారు. గజరాజుతోపాటు వివిధ కళాలతో కూడిన డప్పు, భజంత్రీతో పాటు మహిళలు కుంభ కలశాలతో కొనసాగి ప్రత్యేకంగా ఆకర్షించారు. ఈ సందర్భంగా మఠం పీఠాధిపతులు శ్రీ వృషభలింగేశ్వర మహాస్వామి వారు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి అనేక మంది భక్త జన సందోహం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పాలెం డిగ్రీ కళాశాల లెక్చరర్ రాధాకుమారికి డాక్టరేట్

బిజినేపల్లి, జనవరి 19 ప్రభాతవార్త: పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ అటానమస్ కళాశాల ఆంగ్ల అధ్యాపకురాలుగా పనిచేస్తున్న కె.రాధాకుమారి ఆంగ్లంలో డాక్టరేట్ సాధించింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని షహరాన్పూర్ పట్టణంలో గల గ్లోకల్ యూనివర్సిటీ లో ప్రొఫెసర్ డాక్టర్ అవినీష్ జునేజ పర్యవేక్షణలో ఎగ్జామినింగ్ ఇండియనైజేషన్ ఆఫ్ ఇంగ్లీష్ ఇన్ సోషియో లింగ్విస్టిక్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ అంశంపై చేసినప్రత్యేక పరిశోధనకు కె.రాధాకుమారి గ్లోబల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాలెం కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.రాములు,వైస్ ప్రిన్సిపల్ డా. పద్మజ, లైబ్రేరియన్ డా. వర్కాల శ్రీనివాసులు, అధ్యాపకులు డా. నాగరాజు, డా. సుష్మ, శివ, డా. రాధా కుమారి, డా. స్వప్న, డా. నాగలింగం, వెంకటేష్, రవికుమార్, మహేశ్వర్ జి.మనోజ్ ప్రకాష్ బాబు, ప్రవళిత, అధ్యాపకేతర బృందం అక్బర్, కురుమయ్య, బాలస్వామి, నగేష్ అభినందనలు తెలిపారు.

నవాబుపేటలో మాజీ మంత్రి సుడిగాలి పర్యటన

నవాబుపేట, జనవరి 19 ప్రభాతవార్త : మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సి.లక్ష్మారెడ్డి నవాబుపేట మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు నవాబుపేట మాజీ మార్కెట్ చైర్మన్ దిగవంత డప్పు నర్సింహా రావు భార్య మాజీ జడ్పీటీసీ డప్పు స్వరూప కుటుంబసభ్యులను పరామర్శించారు.అనంతరం కార్యకర్తల అభీష్టం మేరకు కొల్లూర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు డప్పు, బాలకిష్టయ్య మనవరాలు లాస్యశ్రీ జన్మదిన వేడుకలకు హాజరై ఆశీర్వాదించారు. రుద్రారం గ్రామ టిఆర్ఎస్ కార్యకర్తలు నర్సిములు, జైపాల్ రెడ్డిల కోరిక మేరకు నివాసంలో తేనీటి విందుకు హాజరయ్యారు. అలాగే పర్వతపురం మైసమ్మ దేవాలయం దగ్గర రుద్రారం గ్రామ వెంకటేష్ గౌడ్ కూతురు జన్మదిన వేడుకలకు హాజరయ్యారు. అనంతరం టిఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశంలో పార్టీ నాయకులతో మాట్లాడారు. మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

వడ్డెర సంఘం నియోజవర్గ అధ్యక్షుడిగా ఆంజనేయులు

వెల్దండ, జనవరి 19 ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన వరికుప్పల ఆంజనేయులు కల్వకుర్తి నియోజకవర్గం నూతన వడ్డెర సంఘం అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిల మల్లు నూతన అధ్యక్షునిగా ఆంజనేయులుకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వరికుప్పల ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీలు మారుతున్న, పాలకులు మారుతున్న వడ్డెర్ల కులస్తుల జీవితాల్లో ఎలాంటి మార్పు రావడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో సుమారు 20వేల పైచిలుకు ఉన్న వడ్డెర్లను చైతన్యపరిచి వడ్డెర ఎస్టీ సాధన ఉద్యమానికి సిద్ధమయ్యే విధంగా పనిచేస్తానని, అందుకు కులస్తులు సహకరించాలని కోరారు. నియోజకవర్గ అధ్యక్షునిగా అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు, జిల్లా కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా కులస్తుల సమస్యల పట్ల అప్రమత్తంగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు దేరంగుల శ్రీను, కల్వకుర్తి మండల అధ్యక్షుడు జరిపేటి గణేష్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షురాలు సంపంగి శారద, కార్యదర్శి దేరంగుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్

గద్వాల, జనవరి 19 ప్రభాతవార్త : ఆన్ లైన్ సైబర్ మోసాల పట్ల యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జోగులాంబ గద్వాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్ తెలిపారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ ఇటీవలి కాలంలో జోగులాంబ గద్వాల జిల్లాతో పాటు వివిధ ప్రాంతాలలో పలు ఆన్‌లైన్ యాప్‌ల లో పెట్టుబడి పెడితే రోజు వారిగా అత్యధిక డబ్బు వస్తుందనే ప్రచారంతో చాలామంది చదువుకున్న యువత, ఉద్యోగులు, సామాన్యులు లక్షలాది రూపాయలు పెట్టి మోసపోతున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్ లైన్ బెట్టింగ్, గేమ్ వంటి చెడు ప్రభావాలకు అలవాట్లను విడిచి మంచి నడవడిక లతో ముందుకు సాగాలని పిలుపునిచ్చాడు. ఆన్‌లైన్ పెట్టుబడి పెట్టిన తర్వాత యాప్‌లు పని చేయడం లేదని మోసపోయామని గ్రహించి ఎటు చెప్పుకోలేక, ఫిర్యాదు చేయలేక లోలోపల కృంగి పోతున్నారని, సైబర్ క్రైమ్ 1930 కి ఫోన్ చేయడం, అఫిషియల్ నెట్ సైట్ లో లేదా స్థానిక పోలీసు స్టేషన్ లలో నిర్భయంగా ఫిర్యాదు చేయాలన్నారు. ఎక్కువగా మధ్యతరగతి కుటుంబంలో రూపాయి, రుపాయి ఖర్చు చేయకుండా కూడ బెట్టుకొని ఇలా ఎక్కువ డబ్బు వస్తుందని ఆశపడి పెట్టుబడి పెట్టాక మోసపోయామని గ్రహించి కుటుంబ సభ్యులతో చెప్పుకోలేక ఆత్మహత్య చేసుకున్న మరణవార్తలు ఎన్నో చూస్తున్నాం అన్నారు. కావున కుటుంబ పెద్దలు తమ పిల్లలు చేస్తున్నటువంటి కార్యకలాపాలపై నిఘా ఉంచి జాగ్రత్తలు తీసుకోవాలని తిరుమలేష్ కోరారు.

స్నేహితుని జ్ఞాపకార్థం కోసం మిత్రులు మరువలేని సేవలు

స్నేహితుని జ్ఞాపకార్థం అన్నదానం, బహుమతుల ప్రధానంతో మిత్రుల సామాజిక సేవలు

పెబ్బేరుజనవరి19 ప్రభాతవార్త :పట్టణ కేంద్రంలోనీ ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కార్యాలయాలలో వివిధహోదాల్లో ఉద్యోగాన్ని నిర్వహిస్తూ గత రెండు సంవత్సరంల క్రితం అనారోగ్య పరిస్థితుల వల్ల మరణించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యరాజు మిత్రుని జ్ఞాపకార్థం, పెబ్బేరు పట్టణానికి చెందిన అతని మిత్రబృందం అసిస్టెంట్ ఎక్స్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, జర్నలిస్టు మోహనా చారి, కాంగ్రెస్ సీనియర్‌నాయకులు పెద్ద రాములు కలిసి శ్రీ చౌడేశ్వరి మాత జాతర సందర్భంగా మిత్రుడు సత్యరాజు జ్ఞాపకార్థం ప్రతిసంవత్సరం ఏదో ఒకసామాజిక కార్యక్రమాన్ని తన స్నేహితులు నిర్వహిస్తున్నారు. 2024లో నిర్వహించిన చౌడేశ్వరి జాతర సందర్భంగా పెబ్బేరు పట్టణంలో నిర్వహించిన పెబ్బేరు ప్రీమియర్ లీగ్14 క్రికెట్ పోటీలలో సుమారు 600మందికి అన్నదానాన్నీ నిర్వహించి వారి స్నేహబందానికి వెలకట్టలేని మంచికార్యక్రమాన్ని నిర్వహించారు.అదేవిధంగా ఈసంవత్సరం 2025 శ్రీ చౌడేశ్వరి మాత జాతర ఉత్సవాలను పురస్కరించుకొని ఐదు రోజులు జరుగు పెబ్బేరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో మొత్తం ఇరవై ఐదు వేల విలువగల బహుమతులను ప్రతి మ్యాచ్ కి మ్యాన్ అఫ్‌దిమ్యాచ్‌ని ప్రకటించడంపట్ల పెబ్బేరు ప్రీమియర్ లీగ్ నిర్వాహకులు ఆజాద్, హనుమాన్ యూత్ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మిత్రులు అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, జర్నలిస్ట్ మోహన్ ఆచారి,కాంగ్రెస్ సీనియర్‌నాయకులు పెద్ద రాములు, ఉపాధ్యాయుడు ఈశ్వర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, సీనియర్ క్రీడాకారులు సహదేవ్, టీం మేనేజర్ కేతన్, పి పీ ఎల్ 15 ఆర్గనైజర్స్ చిన్న రాములు, ఎల్లశీను, నర్సన్ గౌడ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆదర్శ బడిలో.. బాల్యం ఒడిలో..!

తోటపల్లి సుబ్బయ్య విగ్రహానికి ఘన నివాళి.. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బిజినపల్లి, జనవరి 19 ప్రభాతవార్త : వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకేచోట చదువుకున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, రాజకీయం ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. పాలెం ఆదర్శ పాఠశాల 198485 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు ఆదివారం తాము విద్యనభ్యసించిన పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. తాము విద్యా బుద్ధులు నేర్చుకున్న ఆదర్శ పాఠశాల నెలకొల్పిన తోటపల్లి సుబ్బయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరడంతో చదువులమ్మ చెట్టు నీడలో పూర్వవిద్యార్థుల సందడి నెలకొంది. ఇకనుంచి టచ్లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్ఫోన్లలో బంధించుకున్నారు. విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికి మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. 40 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకేచోట చేరి ఆత్మీయ

తోటపల్లి సుబ్బయ్య విగ్రహానికి నివాళి అర్పిస్తున్న పూర్వ విద్యార్థులు

పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ సంతోషంగా గడిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేద్దామంటూ తోటి విద్యార్థులకు ఉపయోగపడతా మంటూ తీర్మాణాలు చేసుకున్నారు. ఉపాధ్యాయుడు హనుమంతరావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు

40 ఏళ్ల తర్వాత ఆదర్శ పాఠశాల పూర్వ విద్యార్థులు

తమ ఆత్మీయ నేస్తాలకు ఏదైనా ఆపద వచ్చిం దంటే, కష్టాల కడలిలో కూరుకుపోయారంటే, ముందు వెనకా ఆలోచించకుండా మేమున్నామని భరోసా ఇచ్చే మిత్రులు దొరకడం నిజంగా అదృష్టంగా భావించవచ్చని చెప్పారు. ఒక రకంగా చెప్పాలంటే ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఒక అపురూపమైన కలయికగా చెప్పవచ్చని ఎంత ఎత్తుకు ఎదిగినా చిన్ననాటి మిత్రులు ముందు ఎదుగుదల కనిపించదని వివరించారు. ఇలాంటి కార్యక్రమాలను స్వాగతించాలి, అభినందించాలి, భావితరాలకు స్ఫూర్తిగా, ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఒకరికొకరు తోడుగా ఉన్నామనే సందేశం సభ్య సమాజానికి అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, సాదిక్, గంధం వెంకటేష్, శ్రీనివాస్ శర్మ, రవి వర్మ, ఈశ్వరయ్య, శ్రీనివాస్ రెడ్డి,కాగితాల మురళి,సుందర్రావు, నాగిరెడ్డి, శ్రీనివాస్, నాగమణి, కల్పన, ఎస్.వరలక్ష్మి, వసుంధర, జయమ్మ, సత్యం, కృష్ణయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సదస్సు

మహబూబ్‌నగర్, జనవరి 19 ప్రభాతవార్త:కార్మిక రైతుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మహబూబ్‌నగర్‌లో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సదస్సు నిర్వహించారు. సదస్సుకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ దేశంలో నేడు రైతులు మద్దతు ధర కోసం గిట్టుబాటు ధర కోసం,దేశ రాజధాని, పంజాబ్, హర్యానా,బీహార్ రైతులు పెద్ద ఎత్తున పోరాడుతున్నారని, రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దళావాలే 54 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నాడని ఆయనకు మద్దతుగా 111 మంది రైతు నాయకులు ఆమరణ దీక్షకు పునుకున్నారని తెలిపారు. నేడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యవసాయ కార్మిక రైతుల హక్కులను కాలరాస్తుందని, ఉపాధి హామీని దెబ్బతీస్తుందని, మద్దతు ధర ఇవ్వడం లేదని, మోడీ ప్రభుత్వం ఆర్భాటం తప్ప ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కార్మిక,కర్షక, వ్యవసాయ కూలీలు జనవరి 19న ఐక్యత దినోత్సవంతో ఐక్యమవుతున్నారని తెలిపారు.సిఐటియు జిల్లాసీనియర్ నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు వ్యవసాయ కూలీలంతా ఐక్యం కావాల్సిన తరుణం ఆసన్నమైందని, బహుముఖ పోరాటాలు నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ కూలీలు పారిశ్రామిక కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని తెలిపారు. తెలంగాణ రైతు సంఘం ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ అన్నం పెట్టే రైతన్న నేడు ఆత్మహత్యలకు కేంద్ర ప్రభుత్వం కల్పించిందని ,రైతు ఆత్మహత్యలను అరికడతానని, మద్దతు ధర ఇస్తానని గిట్టుబాటు ధరలు కల్పిస్తానే హామీ ఇచ్చి వాగ్దాన భంగం బీజేపీ చేసిందని తీవ్రంగా ధ్వజమెత్తారు. సిఐటియు జిల్లాప్రధానకార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,వేణుగోపాల్ సత్యాన్న కురుమూర్తి ,వరద గాలన్న,గోనెల రాములు మాట్లాడారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరాలి : అడిషనల్ కలెక్టర్

బిజినపల్లి, జనవరి 19 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ సి అమరేందర్ సూచించారు. తాసిల్దార్ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం సంబంధిత శాఖ అధికారులతో అడిషనల్ కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలి అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఈనెల 26న ప్రారంభించ నున్నందున ఇందుకు సంబంధించిన ఈ నాలుగు ప్రతిష్టాత్మక పథకాలకు లబ్దిదారుల ఎంపికలో గ్రామాల ప్రజలకు ఏవిధమైన అపోహలకు తావివ్వకూడదని ఆయన సూచించారు.ఈ పథకాలన్నీ నిజమైన అర్హులకే దక్కేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు.రైతు భరోసాకు సంబంధించి భూముల వివరాలను రెవిన్యూ శాఖ ద్వారా వ్యవసాయ శాఖకు అధికారులు సాగు యోగ్యంకాని భూములను క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించి గుర్తించాలన్నారు. సందర్శనలు నిర్వహించిన అనంతరం ఈనెల 23, 24 తేదీల్లో నిర్వహించే గ్రామసభల్లో వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలు ప్రదర్శించి, చదివి వినిపించి ఆమోదం పొందాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి, ఉపాధిహామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసిన భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాల జాబితాను, గ్రామ సభల్లో ప్రకటించి ఆమోదం పొందాలని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డుల మంజూరీకి రూపొందించిన లబ్ధిదారుల ముసాయిదా జాబితా గ్రామసభల్లో ఆమోదం పొందాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో తహసిల్దార్ శ్రీరాములు, ఎంపీడీవో కథలప్ప, ఎంపీ ఓ నరసింహులు, వ్యవసాయ అధికారి నీతి రెడ్డి, ఈజీఎస్ ఏపీవో మల్లికార్జున్, ఆయా గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవిన్యూ ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్

నెల రోజుల్లో నారు సార రహిత తెలంగాణ నిర్మిద్దాం: కల్వకుర్తి సీఐ

ఊర్కొండ, జనవరి 19 ప్రభాతవార్త:ఫిబ్రవరి 25 నాటికి సంపూర్ణ నాటు సారా రహిత తెలంగాణను నిర్మించడమే లక్ష్యంగా ఎక్సైజ్ శాఖ ముందుకు సాగుతుందని కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ జే.వెంకటరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం ఊర్కొండ మండలంలోని రాచాలపల్లి తాండ, రెడ్యతాండలలో విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలహాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ డిసి శ్రీనివాస్ రెడ్డి, ఏసీ విజయభాస్కర్‌రెడ్డిల మార్గదర్శనంలో ఎక్సైజ్ దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా కల్వకుర్తి సీఐ వెంకటరెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ డిసి గాయత్రి నేతృత్వంలో విస్తృతంగా దాడులు చేపట్టామని పేర్కొన్నారు. ఎక్సైజ్ కల్వకుర్తి బృందం, మహబూబ్‌నగర్ డిటిఎఫ్ సంయుక్త దాడుల్లో మండలంలోని పలు తాండాలు గ్రామాల్లో విస్తృతంగా దాడులు చేపట్టామని పేర్కొన్నారు. రాచాలపల్లి, రేడ్యతండాలలో దాడులు నిర్వహించి 250లీటర్ల బెల్లం పానకం నాటు సారా ధ్వంసం చేశామని పేర్కొన్నారు.సామాన్యుల మధ్యతరగతి ప్రజల ఆరోగ్యాలతో పాటు ఆర్థికంగా చిన్నభిన్నం చేస్తున్న సారా మహమ్మారిని సమాజం నుంచి తరిమి వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు.దాడుల్లో ఏఈఎస్ సుధాకర్ గౌడ్,డిటిఎఫ్ ఎస్ఐ రాజేందర్ సిబ్బంది నార్య,తదితరులు పాల్గొన్నారు.

దాడులు నిర్వహిస్తున్న దృశ్యం

భూత్పూర్‌కు చేరిన శివకరణ్‌సింగ్ పాదయాత్ర

-కాశ్మీర్ నుంచి కన్యాకుమారికి పాదయాత్ర నిర్వహిస్తున్న శివకరణ్‌సింగ్

భూత్పూర్,జనవరి 19,ప్రభాతవార్త : పేట్రియాట్ చీఫ్ ఆఫ్ చాంపియన్‌గా పేర్కొంది,జాతీయ సమైక్యత,సమాజ సేవే పరమావధిగా భావించి మేరా భారత్ మహాన్ అంటూ జాతీయ జెండా చేతపట్టి ఉత్తరప్రదేశ్ ఫతేపూర్ ఖరౌలికి చెందిన శివకరణ్‌సింగ్ అనే యువకుడు చైనా సరిహద్దు నీలం లోయ మచెల్‌కు చేరుకుని అక్కడి నుంచి జమ్ము అండ్ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దాదాపుగా మూడున్నరేళ్ల 20రోజుల పాటు 17రాష్ట్రాల మీదుగా 19వేల కిలో మీటర్ల మేరకు పాదయాత్ర నిర్వహించారు.తిరుగు ప్రయాణంలో కర్నూల్, వనపర్తి జిల్లాల గుండా పాదయాత్ర నిర్వహించి శివకరణ్‌సింగ్ శుక్రవారం రాత్రి ఖిల్లాఘన్‌పూర్‌లో మండల ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ భాస్కర్ నివాసంలో బసచేశారు. శనివారం ఖిల్లాఘన్‌పూర్ నుంచి బయలుదేరి శివకరణ్ సింగ్ మధ్యాహ్నం కొత్తమొల్గర్‌లో బీజేపీనాయకుడు గాల్‌రెడ్డిచే ఆతిథ్యం స్వీకరించి సాయంత్రం భూత్పూర్‌కు చేరుకున్నారు.దాదాపు 19వేల కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించిన శివకరణ్‌సింగ్‌కి భూత్పూర్‌లో బీజేపీ,వీహెచ్‌పీ నాయకులు,భూత్పూర్ శివస్వాములు, భూత్పూర్ గ్రామ ప్రజలు శివకరణ్‌సింగ్‌కు ఘనస్వాగతం పలికారు.శనివారం రాత్రి భూత్పూర్ పట్టణానికి చెందిన వీహెచ్‌పీ నాయకుడు సత్తూర్ అశోక్‌గౌడ్ నివాసంలో బసచేశారు.బీజేపీనాయకుడు సుదర్శన్‌రెడ్డి ఇతర నాయకులు ఎంకంపల్లి మల్లేష్,పట్నం శ్రీశైలం శివకరణ్ సింగ్‌కి ఘనస్వాగతం పలికి,పూలమాలలు,శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శివకరణ్‌సింగ్ మాట్లాడుతూ తన పాదయాత్రద్వారా యువతలో స్ఫూర్తిని నింపివారిలో దేశభక్తిని పెంపొందింపజేయాలనే సదుద్దేశ్యంతో సంపూర్ణ భారతయాత్ర చేపట్టినట్లు చెప్పారు యావత్‌భారతావాణిలో ఏరాష్ట్రానికెళ్లినా యువత,బీజేపీ,ఆర్ఎస్ఎస్,వీహెచ్‌పి నాయకులు,కార్యకర్తలు,దేశభక్తులు తనకు అఖండ స్వాగతం పలుకుతున్నారని తెలిపారు.తన పాదయాత్ర ద్వారా యువతలో జాతీయ సమైక్యతాభావం కల్గుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

భూత్పూర్‌లో శివకిరణ్‌సింగ్‌కు స్వాగతం పలుకుతున్న వీహెచ్‌పీ నేత సత్తూర్ అశోక్‌గౌడ్,శివస్వాములు

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం...

-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ,జనవరి19 ప్రభాతవార్త:ప్రజాసేవలోనే తృప్తి ఉందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలో గ్రామస్తులు గత కొన్ని రోజులుగా తీవ్ర త్రాగు నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని స్పందించి రాఘవేందర్ రెడ్డి తన సొంత నిధులతో ఐక్యత ఫౌండేషన్ ద్వారా రూ.3లక్షల నిధులతో నిర్మాణం పూర్తిచేసి మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ప్రారంభించి గ్రామస్తులకు ఉచిత త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎప్పుడు ఏ సమస్య ఉన్న ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, త్రాగు నీరు అనేది ప్రజల ఆరోగ్యాన్ని సంబంధించిన విషయమని, అలాంటిది మనం త్రాగే నీరు సురక్షితంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో ప్రజలెవ్వరు కూడా త్రాగునీటి సమస్యలతో